# సౌజన్యం

## రేగులపాటి కిషన్‌రావు

అతని తల్లిదండ్రులు కూలీపనిచేసి తిరిగి వస్తుండగా కారు యాక్సిడెంటులో చనిపోయింద్రు. ఇప్పుడు రవీందర్ ఒంటరివాడు. ఆ బస్తీలో సంతోష్‌నగర్‌లో నిర్మా ణంలో వున్న అపార్టుమెంట్స్ దగ్గర ఒక ఖాళీ ప్లాటులో రవీందర్ వాళ్ళు వేసుకున్న గుడారం.

అందులో బిందె, రెండు కుండలు, ఒక సత్తు బకెట్టు, మూడు పళ్ళాలు, మూడు గ్లాసులు, అయిదారు బగోనలు, ప్లేట్లు, ఒక కుక్కి మంచం. నేలమీద ఉన్నాయి. తల్లి చీరలు,జాకెట్లు, తండ్రి దోతులు, అంగీలు, బనీన్లు, పంచెలు ఇవి తాడుతో కట్టిన దండెంపైన ఉన్నాయి. ఒక పక్కకు సంచిలో మూడు కిలోల బియ్యం, కడుముం తలో తినగా మిగిలిన చింతకాయ తొక్కు. ఓ తట్టలో ఎండు మిరపకాయలు, అవికంకెడు, వారం రోజులకు సరిపడా చింతపండు, ప్లాస్టిక్ డబ్బాలో రెండు చారల మిరప్పొడి, చిన్న సీసాలో నూనె, ఒక కిరసనాయిల్ సీసా, దానికి దగ్గరలోనే చిన్న సీసాతో తయారుచేసిన దీపం బుడ్డి.

రవీందర్‌కు రెండు నిక్కర్లు, ఒక చినిగిన ప్యాంటు, రెండు అంగీలు, రెండు బనీన్లు,ఒక పాతబడిన తువ్వాల, అప్పుడప్పుడు తయారు చేసిన కొన్ని మట్టిబొమ్మలు ఇవీ అతని మొత్తం ఆస్తి వివరాలు.

బంధువులు ఎక్కడో దూర ప్రదేశాల్లో కూలి చేసుకుంటూ ఊర్లు మారుతూ ఉంటుంటరు. ఇప్పుడు వాళ్ళు ఏ ఊళ్ళో కూలీ పని చేసుకుంటున్నారో, ఎట్లా బ్రతుకుతున్నారో రవీందర్‌కు తెలియనే తెలియదు.

ఇతనివైపు చూసి ''ఎందుకు?'' అని అడిగాడు.

''ఇక్కడ కూర్చుని బొమ్మలు తయారు చేసుకుంటా'' అన్నాడు. అతడు ఓ మట్టి ముద్దను ఇతని వద్ద పడేసి పోయిండు.

రవీందర్ ఆ మట్టితో చాలా చక్కగా కనిపించేటట్టు ఏనుగు బొమ్మను తయారు చేసిండు, తర్వాత గుర్రం బొమ్మను తయారు చేయసాగిండు. ఇటుకల కోసం మట్టి అందిస్తున్న ఆడవాళ్ళు, తట్టలలో మట్టివేసి ఆడవాళ్ళకు అందిస్తున్న మగవాళ్ళు ఇతడు చేసిన ఏనుగు బొమ్మను చూసి ఆశ్చర్యపడసాగింద్రు.

''ఆ పిల్లవాడు ఎన్నోరకాల బొమ్మలు తయారు జేస్తడు. వాడు తయారు చేసిన రకరకాల బొమ్మలు వాని గుడారంలో వున్నాయి. వాని గుడారం మా గుడారం పక్కనే ఉంది. తల్లిదండ్రులు చనిపోయింద్రు పాపం'' అని చెప్పింది మైసయ్య భార్య.

''ఇప్పుడు మరో బొమ్మను ఏదైనా తయారుజేస్తవా? మట్టి ఇమ్మంటవా?'' అని అడిగిండు మగకూలీ.

అతడు చేస్తనన్నట్టు తలవూపిండు. ఇతడు కొంత మట్టిని ముద్దగా తయారుచేసి తెచ్చి పిల్లవాని ముందు పడేసిండు. పిల్లవాడు బొమ్మ తయారుచేయడం ప్రారంభించాడు. అందరూ గుమిగూడి చూస్తున్నారు.

''ఏమిటక్కడ చోద్యం చూస్తున్నారా?'' పర్యవేక్షకుడు అరచినట్టుగా అన్నాడు. గుంపు చెదిరిపోయింది. పర్యవేక్షకుడు ఏనుగు బొమ్మను రెండు చేతులతో ఎత్తిపట్టుకుని, మన్ను కలుపుతూ తట్టలకు ఎత్తుతున్న మగ కూలీలవైపు విసిరికొట్టాడు. ఆ ఏనుగుబొమ్మ మగ కూలీ ముందు మట్టిలో దిగబడింది. తర్వాత మట్టిలో మట్టిగా కలిసిపోయింది.

''నువ్వు పనికి రావద్దని చెప్పితిగదరా అప్పుడే. మళ్ళీ ఇక్కడకు దాపురించావేమిటి? అయితే పనికి రావద్దని చెప్పినందుకు అలిగి పనిచెడగొట్టడానికి వచ్చినవన్న మాట. పో ఇక్కడి నుండి పోతావా, వీపుమీద రెండు అంటించమంటావా?'' అని కసిరిండు.

రవీందర్ బిక్కమొగం వేసుకొని తన గుడారం వద్దకు తిరిగివచ్చిండు. డబ్బున్న వాళ్ళు దయాదాక్షిణ్యాలు లేనివారని బాధపడ్డాడు. ఆ కూలీలందరు తన ఏనుగును చూసి మెచ్చుకున్నారు. ఆశ్చర్యపోయి చూసింద్రు. కాని అతడేమిటి కనీసం మెచ్చుకోకపోయినా ఈసడించుకున్నాడు. చిన్న యెత్తు జాలికూడా చూపకుండా ఏనుగును మట్టిపాలు చేసిండు. అంత మంచి ఏనుగును ఆ మట్టిలో కలపడానికి అతనికి చేతులెలా వచ్చినయో!

ముందు ముందు ఎలా బ్రతికేది? ఉన్న తిండి పదా ర్థాలు ఓ వారానికి సరిపోతాయేమో! తర్వాత ఏం చేసేది?

బొమ్మలు తయారు చేస్తే రంగు వేస్తే, ఊరులో తిరుగుతూ అమ్మడానికి ప్రయత్నం చేస్తే ఎవరైనా కొనకపోతారా. ఎలాగో బ్రతకకపోతానా... ధైర్యం తెచ్చుకున్నాడు. భిక్షమెత్తుకోవడం అతనికి నచ్చదు. చాలా మంది బిచ్చగాళ్ళవైపు హీనంగా చూస్తారు. కొందరైతే చడామడా తిట్టిపోస్తరు... తనను ఎవరైనా హీనంగా చూసినా... తిట్టినా... తను సహించగలడా?

కొందరు బిచ్చగాళ్ళవైపు జాలి చూపులు విసురుతారు... కాని దానం చేయరు... ఎవరో దానగుణం గల వాళ్ళు చిల్లర డబ్బులు పడేస్తరు. ఎంత కష్టం వచ్చినా బిచ్చగానిలా మారకూడదనుకున్నాడు. ఏదో ఒక పని చేసుకొని బ్రతకాలనుకున్నాడు... మరోసారి ధైర్యం తెచ్చుకున్నాడు.

మరుసటిరోజు రోడ్లవెంబడి తిరుగుతూ వెళ్తుండగా ఒకచోట బొమ్మల తయారీ కేంద్రం కనిపించింది. అక్కడ రంగులువేసి ప్రదర్శనకు పెట్టిన బొమ్మలు చాలా కనిపించినయి. అన్నింటిని ఆసక్తిగా చూసిండు యజమాని వద్దకు వెళ్ళి తన విషయం చెప్పి పనికోసం అడిగిండు.

''ఏమి పనిచేస్తావు నువ్వు?''

''మీరు చెప్పిన పని చేస్తా, బొమ్మలు చేస్తా, రంగులు వేస్తా... ఇంకా నీళ్ళు తీసుకువస్తా... మీరు ఎంతసేపు పనిచెయ్యమంటే అంతసేపు చేస్తా, మీరు పనిఇస్తే చాలు'' అతనివైపు ఆశగా చూసిండు.

పని ఇవ్వడానికి యజమాని ఒప్పుకున్నాడు.''నీ పనిని చూసి జీతం నిర్ణయిస్తా'' అని కూడా చెప్పిండు. మూడు రోజుల తర్వాత వచ్చేనెల మొదటిరోజున రమ్మన్నాడు.

❖ ❖ ❖

రవీందర్ ఆ నెల మొదటి తేదీనాడు పొద్దగాల్లనె వండుకొని తిని నీళ్ళసీసా పట్టుకొని బొమ్మల తయారీ కేంద్రం వద్దకు వెళ్ళిండు. అక్కడ ఏమీ పని జరుగుతున్న దాఖలాలు కనిపించలేదు. పనివాళ్ళెవరూ లేరు. బొమ్మలు ఎక్కడో లోపలనే ఉన్నాయి. ప్రదర్శనకు పెట్టలేదు. ఒక ముసలాయన మాత్రం దగ్గుకుంటూ మంచంలో పడుకొని వున్నాడు.

రవీందర్ లోపల వున్న ఆ మంచంవద్దకుపోయి ''ఏం

ఇతని గుడారం పది అడుగుల దూరంలో మరో రెండు గుడారాలున్నాయి. ఆ గుడారాలలోని వాళ్ళే ఇతనికి తెలిసిన ఆప్తులు, మిత్రులు. అయినా పేదరికంలో ఎవరికిని ఎవరు పట్టించుకుంటారు.

రవీందర్‌కు ఇప్పుడు 12 సంవత్సరాలు దాటినయి. తల్లిదండ్రులు బ్రతికి ఉన్నప్పుడు మొన్న మొన్నటి వరకు కూలీపనికి వాళ్ళతో కలిసి వెళ్ళేవాడు. వాళ్ళు గుత్తపట్టిన పనులలో అతడు కూడా తన లేత రెక్కలతో పనిచేసేవాడు. తల్లిదండ్రుల మరణంతో రెక్కలు తెగిన పక్షి అయ్యిండు.

ఓరోజు పక్కనున్న గుడారపు మైసయ్య వాళ్ళతో కలిసి ఇటుకల తయారీ కూలి పనికోసం వెళ్ళిండు.అక్కడ పని దొరకలేదు. మరోచోట మరో చోట ప్రయత్నం చేసినా ఎవ్వరూ పని ఇవ్వలేదు. అతడు నిరాశ చెందిండు. అయినా స్వంత గుడారానికి వెళ్ళకుండా మైసయ్య దంపతులు పనిచేస్తున్న ఇటుకల బట్టీవద్దకు వచ్చిండు.

ఇటుకలకోసం మట్టి తయారుచేస్తున్న వాళ్ళ దగ్గరకు వెళ్ళి ''కొంచెం మళ్ళీ తీసుకోవచ్చా'' అని అడిగిండు.

మట్టి కలుపుతున్న కూలీ

తాతా! ఇక్కడి యజమాని ఎక్కడికి వెళ్ళిండు'' అని అడిగిండు.

''ఆయనకు నిన్నటి నుండి ఒకటే కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఇంతకుముందే ఆటో రిక్షాలో దవా ఖానకు తీసుకుపోయిండ్రు'' అని చెప్పిండా ముసలాయన.

''ఇంతకూ నీకు ఏంకావాలి'' అని అడిగిండు.

''ఏం లేదు తాతా! నేను ఒంటరివాణ్ణి. పనికోసం నాలుగు రోజుల ముందు ఈ యజమాని వద్దకు వచ్చిన. నెల ఫస్టు తారీఖునాడు రమ్మన్నాడు. ఈ రోజు మొదటి తారీఖని తెలుసుకొని వచ్చిన''

''ఈ యజమానికి కడుపు ఆపరేషన్ చెయ్యల్నట. ఆయన బాగుపడడానికి కొన్ని వారాలు పడుతుంది. తర్వాత వచ్చి కలువు'' అన్నాడు ముసలాయన.

రవీందర్ విచారపడుతూ ఆలోచిస్తూ మళ్ళీ గుడారం వద్దకు వచ్చిండు. లోపలవున్న కుక్కిమంచం బయటకు తెచ్చుకొని వాల్చుకొని పడుకున్నాడు. పక్కనే ఉన్న వేప చెట్టు కొమ్మలు కదులుతున్నయి. ఓ కొమ్మకు పిచ్చుక గూడు వుంది. ఆ గూడు కూడా గాలికి కదులుతూనే ఉన్నది. అయినా గూడుకట్టుతున్న పిచ్చుక మాత్రం పట్టు దలతో గూడు అల్లుతూనే ఉంది. మరో కొమ్మకు సాలె పురుగు నివాసం కోసం వలయాకారంలో గూడు తయారు చేస్తున్నది. పైన ఉన్న మరో కొమ్మకు తేనెటీగలు ఎక్కడికెక్కడికో పోయి తేనె సేకరించి తెచ్చి తొట్టెలో భద్రపరుస్తున్నాయి.

ఆ పిచ్చుక, ఈ సాలెపురుగు, ఆ ఎగిరే తేనెటీగలు తనకు ఏదో హితబోధ చేస్తున్నట్టే అనిపించింది రవీం దర్‌కు. మంచం నుండి లేచిండు. దూరంగా ఉన్న జువ్వి చెట్టుకింద చీమల పుట్ట కనిపించింది. అక్కడికి వెళ్ళిండు. జువ్వి చెట్టుకొమ్మ ఒకటి విరిచిండు. రెమ్మలు ఆకులు తీసేసిండు, ఆ కట్టెతో పుట్టను తవ్విండు. కొంత దూరంలో ఎవరో పారేసిన పాతసంచి కనిపించింది. అతడు ఆ సంచి తెచ్చి అందులో మట్టి నింపి గుడారం వద్దకు మోసుకొని వచ్చిండు. మట్టిపెళ్ళలు రాయితో పొడిచేసిండు. బకెట్లో వున్న నీళ్ళతో ఆ పొడి మట్టిని తడిపిండు. ఆ తడి మట్టిని కుండీలా తయారుచేసి గుంటలో నీరు పోసిండు.

మరుసటిరోజు వంటచేసుకొని ఇంత తిని పని ప్రారం భించిండు. ఆ మట్టితో ఎద్దు, కోతి,పంది, కుక్క, గుర్రము, ఒంటె, జింక, ఏనుగు బొమ్మలు చేసిండు. నీడలో ఆరబెట్టిండు. మళ్ళీ పుట్టమన్ను తెచ్చి నాన బోసిండు. మరుసటి రోజు పావురం, కాకి, గద్ద, మనిషి, ఆడమనిషి, కుందేలు, పిచ్చుక, వినాయకుడు, శంకరుడు మొదలగు బొమ్మలు తయారుచేసిండు.

మరో నాలుగు రోజులు గడచిపోయినయి. గుడారం నిండా బొమ్మలే. రంగులు వేయకుండా అమ్మితే ధర రాదని రవీందర్‌కు తెలుసు. రంగులువేస్తే అందంగా ఉంటాయి. బొమ్మలు, కొనేవాళ్ళు ఇష్టపడి ఎక్కువ ధరపెట్టి కొనడానికి కూడా వెనుకాడరని అతనికి అర్థ మయింది. కాని చేతిలో డబ్బేది? డబ్బులు లేకుండా రంగులు ఉద్దెర ఎవరు ఇస్తారు, బాగా ఆలోచించిండు బిందె తాకట్టు పెడితే కోమటాయన రంగులు ఇస్తాడా? ఏమో అంత దూరం వెళ్ళి అతడు

## ప్రవర్తమానం...

నేను విశ్వాసమనే నా కాళ్ళపై
అఖండ ప్రవాహానికి ఎదురుగా
నిర్భయంగా నిల్చొని ఉన్న
అవిశ్రాంత అభ్యుదయ
కిరణాలు తాకి తళుక్కుమంటూ ప్రకాశిస్తూ
నావైపుకు కరిగి-పగిలి-తరలివస్తున్న
భవిష్యత్కాల జలఖండాలను
దూరదృష్టితో(ఆకాశంలోంచి చూస్తే ఇది హ్రస్వదృష్టే)
చూస్తూ
ఆశను శ్వాసగా మలచుకొని
ప్రతిభను ఉచ్ఛ్వాసిస్తూ ఉన్న
వర్తమాన సత్యాన్ని గ్రహించలేక
అనుభవాలను నిట్టూరుస్తూ...
గడిచిన ప్రతిక్షణం వెనక్కి తిరిగి చూసుకొంటూ ఉన్న
ఎందుకో ప్రతి ప్రయత్నంలోనూ
ఆలోచన ప్రవాహాలు
తిరిగి బాల్యదశను స్పృశించేందుకు
ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి
నేను దుర్భేద్యంగా నిల్చుని ఉన్నప్పుడు
నా కాళ్ళను తాకే కాలామృతధార స్పర్శను
ఎందుకో అనుభూతించలేకపోతున్న
నేను గమిస్తూ ఉన్నప్పుడు కూడా
ప్రతీక్షణం ఆ కాలప్రవాహం వర్షరూపంలో
హర్షించి నా దాహం తీర్చేందుకు
నాకోసం నా వైపుకు తరలివస్తున్నా
పంచభూతాలు సహకరిస్తూనే ఉన్న
నేను ఆ క్షణజలజీవధారను
హృదయపుదోసిట్లోకి తీసుకొని
తియ్యని... జీవమాధుర్యాన్ని
ఆస్వాదించలేకపోతున్న
బాల్యదశలో కూడా ఆ కాలప్రవాహాన్ని
నా తండ్రి భుజాలపై కూర్చొని చూశాను
నా తండ్రి గణితగాడని నాకు తెలుసు
అందుకే... అప్పుడు నాకు -
'విశ్వమంతా నాదే' అనిపించేది!
ఆరోజుల్లో-
ప్రతిసారీ మోడువారి చివురిస్తున్న
వసంతంతో నేను దోస్తీ చేస్తుండేవాణ్ణి!
తరుణంలోకి ప్రవేశించాక
ఉద్ధృతంగా ప్రవహించే ఆ ప్రవాహపు కోరికల
వరదలో - సమస్యల సుడిగుండంలో
ఉక్కిరిబిక్కిరవుతూ ఉంటే-
నేను ఊపిరి తీసుకొనే ప్రయత్నం చేస్తూవుంటే
అప్రయత్నంగా నాకో చేయూత లభించింది!
అప్పుడు విశ్వంలో నేనూ ఒకణ్ణి అనిపించింది!
నాకొక తోడూ ఉందనిపించింది!
నేనిపుడు ప్రవహించే నిరంతర కాలజ్ఞానాన్ని
ఆపోశనపడతూ నిశ్చలంగా
అనుక్షణం ఆస్వాదించడం నేర్చుకున్న
అలా నా దేహార్తిని తీర్చుకొంటున్న!
ఇప్పుడిప్పుడే తెలుస్తోంది నాకు
విశ్వమంతటా నేనే విస్తరించి ఉన్నానని!
నా చైతన్యశక్తి-
కాలప్రవాహంలో నిగూఢంగా దాగివున్న
జ్వలిస్తున్న, చలిస్తున్న అచేతన శక్తిని పట్టుకుంది!!!
ఈక్షణంలోనే -కాలం ఘనీభవించి-
నాకు కుర్చీ అయ్యింది!
నేనిపుడు అభేద్య అనంత శక్తి స్వరూపుణ్ణి!
దశేంద్రియాలను కళ్ళుగా కాదు
కాళ్ళుగా మలచుకొని
అనంత ప్రేమతత్త్వంలోకి
ప్రతీక్షణం పురోగమిస్తూ ఉన్న!
వర్తమానం ఇపుడు
నన్ను అనుసరిస్తోంది!

డా॥ పింగళి గంగాధర్ రావు

## దీపావళి

ఎందుకో దీపాలు
ఏల దీపావళి!?
నా దేశ స్వాతంత్ర్య
దీపకళికకు శనిగ
అవినీతి పెనుగాలి
ఆఘాతమై నిలువ ॥ఎందుకో॥
ధరల నరకాసురుని
దౌర్జన్య హస్తాలు
పేద ప్రజలకు బ్రతుకు
బండలవజేయగా ॥ఎందుకో॥
రామరాజ్యపుటాశ
గ్రామ రాజ్యపు టాశ
అడియాసగామారి
కడతేరి పోవగా
రైతన్నలకు ఆత్మ
హత్యలే మిగలగా
ఎందుకో దీపాలు
ఏల దీపావళి!?

కేయల్లైన్

ఇవ్వకపోతే నిరాశే మిగులుతుంది. ఎలా? మళ్ళీ ఆలోచించిండు.

అపార్టుమెంట్సు ముందు దాని కాంట్రాక్టర్ పని వాళ్ళతో ఏదో మాట్లాడుతూ కనిపించిండు. ఆ కాంట్రాక్టర్ బాబును డబ్బు అడిగితే ఇస్తాడా?... అడగంది అమ్మయినా అన్నం పెట్టదుకదా! అడిగితే పోయేదేమి లేదు కదా! రవీందర్ కాంట్రాక్టర్ వద్దకు వచ్చిండు.

''బాబుగారూ! నాకో చిన్నసాయం చేస్తారా?''

''సహాయమా! నువ్వు నాకు తెలియదు కదా! ఎవరు నువ్వు?''

''నేను ఒక నిరుపేదను బాబుగారు. ఇంత చిన్న వయస్సులోనే తల్లిదండ్రులను పోగొట్టుకున్నవాణ్ణి. నాకు తిండిపెట్టేవాళ్ళు లేరు. పనికోసం వెళితే ఎవరూ నాకు పని కూడా ఇవ్వడంలేదు. నాకు బొమ్మలు తయారు చేయడంవచ్చు.మట్టితో కొన్నిరకాల బొమ్మలు తయారు చేసిన. వాటికి రంగులకోసం డబ్బుకావాలి. ఆ బొమ్మలు అమ్మగానే మీ డబ్బు మీకు తిరిగి ఇచ్చేస్తాను బాబుగారు''

''ఎక్కడ ఉంటావు నువ్వు'' ప్రశ్నించాడు కాంట్రాక్టర్.

''అదిగో ఆ వేపచెట్టు దగ్గర ఉన్న గుడారంలో''

''నువ్వు తయారుచేసిన బొమ్మలు చూపిస్తావా?''

రవీందర్ ముఖంలో మురిపెం కనిపించింది. ''రండి బాబుగారూ! రండి'' అన్నాడు. తన గుడారం దగ్గరకు వచ్చిన కాంట్రాక్టర్ బాబుకు బొమ్మలన్నీ చూపించిండు.

కాంట్రాక్టర్ దయానిధి ఆ అబ్బాయిని అభినందించి నట్టు చూసి ''బొమ్మలు బాగున్నాయి. నీకు ఏయే రంగులు కావాలో చెప్పు. నేనే తెప్పించి ఇస్తా సరేనా!'' అన్నాడు.

రవీందర్ ''మీ ఇష్టం మీ దయ'' అని రంగులపేర్లు, అవసరమైన బ్రష్‌లు, మిగతా సామాగ్రి పేర్లు చెప్పిండు. దయానిధి రవీందర్ చెప్పినవన్నీ కాగితంమీద రాసుకొని ''సాయంత్రం ఆ అపార్టుమెంట్స్ వద్దకు వచ్చి నన్ను కలువు'' అని చెప్పి దయానిధి వెళ్ళిపోయిండు.

దయానిధి పేరుకు తగినట్టు దయగలవాడు. కలవారి నుండి రాబట్టగలిగినంత డబ్బు రాబట్టనూ గలడు. నిరుపేదలకు ఉచిత సహాయం చేసి ఆదుకోనూగలడు. అది తండ్రి తాతల నుండి వంశములో వస్తున్న గుణం. ఇంకా ఈ లోకంలో దయగలవాళ్ళు కొందరైనా ఉండడం వల్లనే సమాజంలోసౌజన్యం కొంతవరకైనా నిలుస్తున్నది.

రవీందర్ సాయంత్రం వెళ్ళేసరికి దయానిధి అక్కడే కుర్చీలో కూర్చుని ఉన్నాడు. రవీందర్ కనిపించగానే ''రా బాబూ! రంగులు తెప్పించిన ఇదిగో'' అని అట్టపెట్టె అతనికి అందించిండు.

రవీందర్ సంతోషంతో తబ్బిబ్బయిండు. చేతులు జోడించి నమస్కరించి ఆ రంగులపెట్టె తీసుకున్నాడు. గుడారం వద్దకు వచ్చి ఆ పెట్టెను విప్పి చూసిండు. రకరకాల రంగులు, రకరకాల సైజుల్లో బ్రష్‌లు, ప్లాస్టిక్ గిన్నెలు, తాను చెప్పిన రంగులు, బ్రష్‌లే కాకుండా అదనంగా మరి కొన్ని రంగులు, బ్రష్‌లు ఉండడంతో దయానిధి అదనపు వరాలిచ్చే దేవుడిలా అనిపించిండు రవీందర్‌కు.

ప్లాస్టిక్ గిన్నెలలో రంగులు కలిపి బ్రష్‌లతో రంగులు వేసిండు. రంగులు ఎండిన తరువాత బొమ్మలన్నింటినీ ఒక క్రమపద్ధతిలో గుడారంలో భద్రపరిచిండు. ఒక అందమైన భంగిమలో తయారుచేసిన గుర్రం బొమ్మను పట్టుకొని అపార్టుమెంట్స్ వద్దకు వెళ్ళిండు. ఆ బొమ్మను దయానిధి చేతుల్లో పెట్టి అతనికి పాదాభివందనం చేసిండు. పక్కనే మరో కుర్చీలో కూర్చుని తెలుగు చందమామ పత్రిక చదువుతున్న దయానిధి కుమారుడు సూర్యం రవీందర్‌ను చూసి ''ఎవరు నాన్నా ఇతడు?'' అని అడిగాడు.

దయానిధి రవీందర్‌ను లేవనెత్తి దగ్గరకు తీసుకొని సూర్యంతో చెప్పిండు ''ఇతడు రవీందర్. ఈ గుర్రాన్ని ఇతడే తయారు చేసిండు బాగుంది కదూ!''

''బాగుండడమేమిటి నాన్నా! అద్భుతంగా ఉంది.ఇది కదలకపోయినా పరుగెత్తుతున్న గుర్రంవలె అనుభూతి కలిగిస్తూ ఉంది. ఎంత చక్కగా తయారు చేసిండు. సిమెంటు, ఇసుక, నార మొదలగు వస్తువులతో తయారు చేస్తే ఎక్కువకాలం మన్నుతాయి కదా నాన్నా!''

''నిజమే ఆ ఏర్పాట్లు కూడా మనం చేద్దాం'' అన్నాడు దయానిధి.

సూర్యం రవీందర్‌ను అభినందిస్తున్నట్టు చూస్తూ అన్నాడు ''నువ్వు ఎవరి దగ్గర నేర్చుకున్నావు ఈ బొమ్మల విద్య''

''ఇక్కడ అక్కడ కనిపించే పక్షులను, జంతువులను ఇలా అన్నింటినీ చూసి నేర్చుకున్నవే. అంతేకాని నాకు ఎవ్వరూ నేర్పేవాళ్ళు లేరు బాబు. కూలి పని చేసే తల్లిదండ్రులు చనిపోయింద్రు నేను ఒంటరి వాణ్ణి. ఈ దయగల బాబుగారు నేను అడిగిన వెంటనే రంగులు, బ్రష్‌లు, గిన్నెలు తెప్పించి ఇచ్చిండు. ఏమీ ఇచ్చుకోలేని పేదవాణ్ణి ఈ గుర్రాన్ని మీ ఇంట్లో పెట్టుకోవాలని వేడుకుంటున్నాను'' అంటూ ఇద్దరి మరోసారి చేతులెత్తి నమస్కరించాడు.

''చదువుకున్నావా ఏమైనా'' అడిగిండు సూర్యం.

''లేదు బాబుగారు చదువుకోవాలని, ఎన్నో నేర్చు

## ఆకసాన చుక్కనై...

విశాల విశ్వమే విడిదిగా
వినీలాకాశమే పందిరిగా
ప్రశాంత విహంగమై నేను
శాంతి సందేశమాలపిస్తాను
విశ్రాంతినంతటా విలసిల్లజేస్తాను...
మబ్బులతో మాటాడుతాను
మెరుపులకు నందెనవుతాను...
గాలిలో ఈలనై
రాగాలనందిస్తాను
పూవులో తావినై
మోహాల తేలిస్తాను...
నదీ నదాల
నాట్యాల నవ్వులలో
లయల్నింపుతాను
హొయల్ని పనువుతాను...
కవులు పాడిన కళ్యాణ గీతిలోని
కథాశిల్పానికి జీవంపోసే
కళాశిల్పినవుతాను, దివ్య
కళావైభవ ప్రతిభనవుతాను...
కమ్మని కలలకు నిజమై నిలుస్తాను
కలకాల 'ఆకసాన చుక్కనై' మెరుస్తాను!!

కొండూరి రమాకాంత్

కోవాలని. నాకు ఆశ ఉంది. ముందు నాకు బ్రతుకు దెరువు కావాలి. ఖాళీ సమయంలో మీలాంటి దయగల బాబులు నేర్పుతానంటే చదువుకూడా నేర్చుకుంటా''

''సూర్యం నువ్వు పాఠశాలకు వెళ్ళి వచ్చిన తర్వాత సాయంత్రంవేళ ఈ అబ్బాయికి చదువు నేర్పడానికి వీలవుతుందా?'' అన్నాడు దయానిధి.

''నా హోమ్‌వర్క్ పూర్తికాగానే ఇతనికి చదువు నేర్పుతా. ఇప్పుడు ఇతనికి మన ఇల్లు చూపిస్తా'' అని రవీందర్‌ను తనతో రమ్మన్నాడు. అక్కడికి తూర్పు దిక్కున ఉన్న మరో రోడ్డుపక్కనే వాళ్ళ ఇల్లు ఉంది. మూడంతస్తుల మేడ. గ్రౌండుఫ్లోర్‌లో ముందు భాగాన పది షాపులున్నాయి. మధ్యలో పెద్దగేటు. గ్రౌండుఫ్లోర్ లోనే వాళ్ళ నివాసం. పై రెండు అంతస్తులలో మూడేసి పోర్షన్లు అద్దెకు ఇస్తున్నారు. ఇంటి వెనుక దాదాపు పది గుంటల భూమి ఉంది. ఇంటివైపు రకరకాల పూల మొక్కలు. వెనుకవైపు జామ నిమ్మ, సపోట, దానిమ్మ చెట్లు ప్రహరిగోడ దగ్గరలో చుట్టూ కొబ్బరి చెట్లు, కొబ్బరి చెట్ల ముందు భాగములో ఒక రేకుల షెడ్డు ఉంది. అందులో చాలా వస్తువులు స్టోరు చేస్తారు. కొన్ని పాత దినపత్రికలు, వార, మాస పత్రికలు, పాఠ్య పుస్తకాలు కూడా వాటితోపాటుగా ఉన్నాయి. గోడ దగ్గర నాలుగు కుర్చీలు, ఒక టేబులు, విద్యుత్తు సౌకర్యం, ఫ్యాను వగైరా సౌకర్యాలు కూడా ఉన్నాయి.

సూర్యం అక్కడ ఉన్న చెట్లు పేర్లు, వాటి ఉపయోగాలు, స్టోరు రూములో ఉన్న వస్తువుల పేర్లు అన్ని చెప్పిండు. చీకటి పడుతుండడంతో లైటువేసి తాను చిన్ననాడు ఉపయోగించిన పలకమీద అక్షరాలు రాసి వాటి ఉచ్ఛారణ చెప్పిండు. బాలశిక్ష మొదలగు ప్రాథమిక విద్య సంబంధిత పుస్తకాలు, చందమామ, బాలమిత్ర బుజ్జాయి మొదలగు పత్రికలు చూపించి అన్నాడు... 'నీకు అక్షరాలు నేర్పాక ఈ పుస్తకాలలో ఉన్న పదాలు, వాక్యాలు చెప్తా. పదాలు వాక్యాలు, శ్రద్ధగా నేర్చుకుంటే పాఠ్యపుస్తకాలు ఇదిగో ఈ కథల పుస్తకాలు చదువుకో వచ్చు. నీకు చదువు అబ్బితే నువ్వు ఏ పని నేర్చుకోవా లన్నా అది సులభమవుతుంది''

''మీరు నేర్పుతానంటే రోజు వస్తా'' అన్నాడు రవీందర్.

''తప్పకుండా రా. నాకు నీలాంటి వాళ్ళకు నేర్పాలన్నా, స్నేహం చేయాలన్నా చాలా ఇష్టం. నేను మా అమ్మా నాన్న లకు ఒక్కడినే కొడుకును. నీకు మా అమ్మను పరిచయం చేస్తా. నాతోరా'' అన్నాడు సూర్యం. ఇద్దరూ ఇంట్లోకి వెళ్ళారు. రవీందర్ ఆశ్చర్యపోతూ హాలంతా చూసిండు. అతని కుతూహలం గమనించి సూర్యం అక్కడవున్న వస్తువుల పేర్లు ఉపయోగాలు చెప్పాడు.

''ఈ అబ్బాయి ఎవరు బాబు'' అంటూ వచ్చింది సూర్యం తల్లి శారదమ్మ. ఆమెను చూడగానే రవీందర్ చేతులెత్తి దండం పెట్టిండు.

''అమ్మా ఇతడు చాలా పేదవాడు. బొమ్మలు చక్కగా తయారుచేస్తాడు. నాన్నకు ఇంతకు ముందే గుర్రం బొమ్మను ఇచ్చిండు''

''నువ్వు ఈ అబ్బాయితో మాట్లాడుతూ వుండు. నేను ఇప్పుడే వస్తా'' అని చెప్పి ఆమె కిచెన్ రూములోకి వెళ్ళి రెండు పేట్లలో గారెలు, నువ్వుల ముద్దలు తెచ్చి వాళ్ళకు ఇచ్చి తినమంది.

రవీందర్‌కు ఇదంతా కలలా అనిపించింది. ఇంత మంచివాళ్ళు కూడా ఈ లోకంలో వున్నారా. తక్షణమే అతనికి ఇటుకల తయారీ కాంట్రాక్టర్ జ్ఞప్తికి వచ్చిండు. ఒకటి మిత బాధ కలిగించిన అనుభవమైతే మరొకటి అమితానందం కలిగిస్తున్న అద్భుత అనుభవం.

''అమ్మగారూ! నాకు ఇదంతా కలలా తోస్తున్నది. పుట్టి బుద్ధెరిగిన నాటి నుండి పనిచేసిననాడు కూలి డబ్బులు ఇచ్చినవాళ్ళు, కొందరు జాలితోపాత బట్టలు ఇచ్చిన వాళ్ళున్నారు. కొందరైతే కూలి డబ్బులు కూడా కొంత ఇచ్చి కొంత ఎగ్గొట్టిన వాళ్ళు ఉన్నారు. కాని నన్ను మీలాగా ఇంత దయతో చూసిన వాళ్ళు లేరు'' అన్నాడు.

ఉన్నవాళ్ళకు సహాయం చేస్తే చేసినప్పుడు మాటవరసకు కృతజ్ఞతలు చెప్తారు. తర్వాత ఆ సహకారాన్ని మరచిపోయి ప్రవర్తిస్తారు. నిరుపేద నర్సమ్మకు, పేద బాలయ్యకు, కుంటికాలు కొమురయ్యకు, కొండయ్య, వీరయ్య, బుచ్చయ్య, మల్లయ్య, జగన్నాథం మొదలగు వాళ్ళకు చేసిన సహాయాన్ని వాళ్ళు ఇప్పటికీ మరచి పోలేదు. ఎప్పుడు ఎక్కడ కనిపించినా కృతజ్ఞతా పూర్వ కంగా ప్రవర్తిస్తారు.

వాళ్ళు అప్పుడప్పుడు కూరగాయలు, పండ్లు తెచ్చి ఇచ్చి మీ సహాయం వల్లనే మా వ్యవసాయం ఇంత అభివృద్ధిచెందింది. ఈ కూరగాయలు మా తోటలోనివే, ఈ పండ్లు మా చెట్టువే అంటూ తెచ్చి ఇవ్వడం జ్ఞప్తికి వచ్చింది శారదమ్మకు. ఈ పిల్లవాడికి సహాయం చేసి వృద్ధిలోకి తేవాలని అనుకుంది దృఢ నిశ్చయంతో.

శారద సూర్యంను చూస్తూ అంది.

## మళ్ళీ వచ్చింది దీపావళి

నింగి నేలకు దిగివచ్చినట్లు
తారల తోరణాల దీవకాయలు
వెలుగులు విరజిమ్ముతూ, కళకళలాడుతూ దీపావళి
ఇంటింటా కొలువై నిలవాలి
తిమిరంతో సమరంచేసి
కీచక, నరకాసుర, అసుర సంహారం చేసి
కష్టాలన్నీ మరచిపోయి - కన్నీటిని తుడిచి
భయాందోళనల చీకట్లను తొలగించి
వెలుగులు పంచాలని
అందరి హృదయాలలో అసలైన
మానవతాజ్యోతులు వెలగాలని
మరోసారి గుర్తు చేయటానికి
మళ్ళీ మన ముంగిట్లోకి వచ్చింది దీపావళి
పండుగ రోజైనా పంచుకొందాం
పదిమందితో ఆప్యాయంగా కలసి ఉందాం
నిత్యం ఉరుకుల పరుగుల హడావిడిలో
ఎవరికివారే వంటరితనంతో
వలసపోయిన కుటుంబాలు
వదిలించుకొన్న బాధ్యతల బరువులు
అలసిపోయిన హృదయాలు
ఆగిపోతున్న గుండెచప్పుళ్ళు
అంతరించిపోతున్న సంస్కృతి సంప్రదాయాలు
చీకటి తెరల్లా ముసురుకొంటున్న
ఆత్మీయతా అనుబంధాలను కలుపుకొని
ఇంటింటా పండుగ సందడి జరుపుకొని
అంబరాన్ని అంటే సంబరాలు ఆనందంగా
పంచుకోవాలని మళ్ళీ వచ్చింది దీపావళి!
టపాసుల మోతలతో-కాకరపూవత్తులు
విరజిమ్మే కాంతులతో - రివ్వున ఎగిరే తారాజువ్వలు
మంచి ముత్యాల్లా రాలిపడే మతాబులతో
అమ్మానాన్నలు ఆనందంగా - చిన్నారుల కళ్ళల్లో
వెలుగునిండగా
అల్లుడు పేల్చే జోకులతో
హాయిగా నవ్వుకొనే మామగారికి
బి.పి, షుగర్లు ఎగిరిపోయి
మా ఇంటి పిండివంటలతో విందుభోజనాలు
అనుబంధాలన్నీ ఒక్కటై జరుపుకోవాలని
ఇంటింటా వెలిగే దీపాలు
మనసు లోగిళ్ళలో ఆరని జ్యోతుల్లా వెలగాలని
మనకోసం మళ్ళీ వచ్చింది దీపావళి

తాటికోల పద్మావతి

## వన్నెతర'గని' భాష మన తెలుగు భాష

మన నేల తెలుగు-'నేల'- మనం మన తెలుగును
విడువనేల?
నిన్న మొన్నటిది కాదు మన తెలుగు భాష
ఆది కవి నన్నయ్యకు పూర్వమే అపూర్వ వైభవమున్న
భాష తెలుగు భాష
మన కవికోకిలల 'కిలకిలలు' మన తెలుగు భాష!
గోదారి గలగలలు తెలుగుభాష
ఆధునికతనూ సంతరించుకున్న ప్రాచీనభాష మన
తెలుగుభాష
మన వే'మన' భాష తెలుగుభాష - శ్రీనాథ పోతనాదుల
భాష తెలుగుభాష
రాయలు నుండి రాయప్రోలువరకు ఎందరెందరో
వ్రాసివ్రాసి 'వాసి'కెక్కిన భాష మన తెలుగుభాష
మన అన్న అన్నమయ్య తిరుపతి వేంకటేశుని
గుడివాకిట
వెలిగించిన ముప్పదిరెండువేల అచ్చతెలుగు అక్షర
దీ'పాల' వెలుగు తెలుగుభాష
వెంగమాంబ కవితల మిలమిలలు మన తెలుగుభాష
గురజాడ 'జాడ'ను తెలుగు జాతికి తెలిపిన భాష
తెలుగుభాష
గిడుగువారి 'వాడుక' భాష తెలుగుభాష
గుఱ్ఱం జాషువా 'ఉరక' లేయించిన భాష తెలుగుభాష
విశ్వనాథునికి 'కల్పవృక్షం' అయి...
'వేయిపడగల' నీడపట్టిన భాష తెలుగుభాష
కృష్ణశాస్త్రికి 'కృష్ణపక్షం' ఈ తెలుగుభాష
శ్రీరంగం 'వీరంగం' వేయించిన భాష తెలుగుభాష
ఆత్రేయ 'మనసు' భాష
వేటూరి 'సొగసు' భాష మన తెలుగు భాష
తెలుగు 'బాగా వ్రాసినారే!' అని
'సినారె'ను జ్ఞానపీఠం ఎక్కించిన భాష తెలుగుభాష
ఈ జగతిలో 'సిరివెన్నెల'లు కురిపించు
విజయ 'చందమామ' మన తెలుగు భాష
తెలుగు నేలపై మన తెలుగు తల్లి చల్లిన
తెలుగు అక్షర సుమాలు తెలుగు 'పత్రిక'ల రూపు
దాల్చి
తెలుగు వారి తెలుగు తృష్ణను తీర్చు తేటనీటి వంటి
గోదావరి 'కృష్ణాపత్రిక'లై
'ఆంధ్రపత్రిక'ల పేరున 'ఆంధ్రభూమి'లో ఇవన్నీ
కలసి మన 'ఆంధ్రప్రభ'ను చాటుతూ 'ఆంధ్ర జ్యోతి'ని
'ఈనాడు' ఇచటి
'నివాసాంధ్రుల' ఇంటనేకాక ప్రపంచమంతా వ్యాపించి
ఈ నేల నాలుగు చెరగులా వున్న 'ప్రవాసాంధ్రుల'
ముంగిళ్ళలోనూ వెలిగించి, ఆ తెలుగు వెలుగుకు
'వార్త'ల రూపంలో, కథలు, కథానికలు పద్య-గద్య
కావ్య, వ్యాసమాలికల... రూపంలోనూ అక్షర 'సాక్షి'గా
నిలిచి తెలుగు భాషా ప్రభావాన్ని దశదిశలా వ్యాప్తి
చేస్తున్నాయి
మనలో మన మాతృభాషా 'జాగృతి'ని కలిగిస్తూ...
తెలుగుభాషకు మరింత వన్నె తెస్తున్నాయి.
'మాతృభాష' మనిషికి 'ఆరోప్రాణం'
మాతృభాష తెలుపుతుంది మన జీ'వన' ప్రమాణం
మాతృభాషతోనే కలసిసాగించాలి మన జీవన
ప్రయాణం
తల్లిగా తలచి మాతృభాషకూ ప్రతినిత్యం చెయ్యాలి
'ప్రణామం'
మనలో మనం మన మాతృభాషలోనే ముచ్చటించటం
ఓ 'శుభ' పరిణామం

బి.యం.పి.సింగ్

''నువ్వు తొడగడం మానేసిన పాంట్లు షర్టులు ఉన్నాయి కదా! తెచ్చి ఇతనికి ఇవ్వు'' అంది.

సూర్యం 2 ప్యాంట్లు, 2 షర్టులు, ఒక కవరులో పెట్టి తెచ్చి ఇస్తూ ''ఇదిగో వీటిని తొడుక్కో'' అన్నాడు.

''అమ్మగారూ! మీరు దయగలవారు. వీటిని నాకు ఇస్తున్నారు. కాని మీకు నేనేమి ఇవ్వగలను. చేతులెత్తి దండం పెట్టడం తప్ప'' అంటూ దండంపెట్టి ''మళ్ళీ రేపు వచ్చి కలుస్తా అమ్మగారు, చిన్నబాబు గారూ'' అంటూ ఆ ఇంట్లో నుండి బయటకు నడిచిండు.

❖ ❖ ❖

''అమ్మా! రవీందర్ ఈ ఎనిమిది నెలల్లోనే ఎన్నో రకాల కొత్త బొమ్మలు చేస్తూనే, ఆ బొమ్మలు అమ్ముకుంటూనే మిగిలిన సమయములో అక్షరాలు, రెండక్షరాల పదాలు, మూడు, నాలుగు, అయిదు, ఆరు ఇలా ఎన్నో అక్షరాల పదాలు ఒక్క నెలలోనే నేర్చుకున్నాడు. తర్వాత రెండు నెలలో మొదటి తరగతిలోని పాఠాలన్నీ నేర్చు కున్నాడు. మొదటి తరగతిలోని పాఠాలన్నీ నేర్చుకోవడా నికి నాకు మూడు నెలలు పట్టింది. మా తరగతిలోని కొందరికి సంవత్సరం దాటినా ఆ చదువు ఒంటబట్ట లేదు. రవీందర్ నాలుగునెలల్లో చందమామ, బాలమిత్ర, బుజ్జాయి, బాలభారతి ఆదాపు డజన్ పుస్తకాలు చదివిండు''

''కొందరు ప్రతిభావంతులు ఇలాగే ఉంటారురా. అతికొద్ది కాలంలోనే వృద్ధిలోకి వస్తరు. మొన్న టి.విలో బాల మేధావిని పరిచయం చేసిండు కదా పత్రికలలో బాల మేధావులు చేసిన గొప్ప పనులు వివరిస్తూ పరిచయ వ్యాసాలు రాస్తున్నారు కదా!

విశ్వనాథ సత్యనారాయణ ఒక్క నెలలోనే వేయి పేజీల నవల రాసిండని, అబ్రహాం లింకన్ వీధి దీపాల కింద చదువుకొని అమెరికా ప్రెసిడెంటు అయ్యిండని, మామూలు కుటుంబములో పుట్టిన గాంధీ అహింసా విధానంతోనే దేశానికి స్వాతంత్ర్యం సంపాదించడంలో ప్రముఖపాత్ర వహించిన విషయం మనం చదవడంలేదా అందరూ అనగా వినడంలేదా.

సరే వీళ్ళు పెరిగిన తర్వాత గొప్ప పనులు సాధించినా, ఆ శక్తి వాళ్ళలో బాల్యం నుండే ఉన్నదని నేనంటున్నాను. ఇదే సమయంలో నాకు మరో విషయం జ్ఞప్తికి వస్తున్నది. ఎక్కడో యూరప్ ఖండంలో పుట్టిన మదర్ థెరిసా అనాథలకు, వికలాంగులకు సేవ చేయడానికి మన దేశములో కలకత్తా నగరాన్ని ఎంచుకొని, ఎందరినో, ఆదరిస్తూ దేశ ప్రజలందరి మెప్పు పొందలేదా. అలాగే ఈ రవీందర్ కూడా పైకి వస్తాడేమో! రావాలె. మన సహాయం పొంది పైకి రావడం కూడా సంతోషమే కదా! పైగా పిల్లవాడు చాలా మంచివాడు, వినయశీలి, నిజాయితీపరుడు, ఒక్క వ్యక్తిలో ఇన్ని సుగుణాలు ఉండడం కూడా విశేషమే.

ఇంతలో దయానిధి అక్కడకు వచ్చిండు.

''ఏమిటో రవీందర్ విషయమేనా మీరు మాట్లాడుకునేది'' అన్నాడు.

''అవును''

''పిల్లవాడికి మనం ఏదైనా అవసరమైన సహాయం చేస్తూనే ఉండాలండీ''

''అవునండి అందుకే అతనితో మన ముందు రూము లోనే వచ్చే నెల షాపు పెట్టించాలనుకుంటున్నా''

''ఏ రూము ఖాళీగా లేదుకదండి''

''ఖాదర్ పాషా కొత్తగా ఇల్లు కట్టుకున్నాడు కదా! అక్కడికే ఈ షాపు మార్చుకుంటానని ఇల్లు, షాపు ఖాళీ చేసి వెళ్ళిపోతానని ఈరోజు మధ్యాహ్నమే చెప్పిండు''

''రవీందర్ బొమ్మలు చేస్తున్నాడు కదండి''

''బొమ్మల పరిశ్రమ, బొమ్మల వ్యాపారం ఎదుగూ బొదుగూ లేని పనులు, ఆ కళ గొప్పదే అనుకోకాని అభి వృద్ధి అంతంత మాత్రమే. అదే వ్యాపారం అయితే వృ

ద్దిలోకి వస్తాడని నా విశ్వాసం. అందుకే అతనికి కొంత బ్యాంకు లోను ఇప్పిస్తానని చెప్పిన. జనరల్ స్టోర్ పెట్టు కొమ్మని సలహా ఇచ్చిన. ఈలోగా ఉన్న బొమ్మలు అమ్ము కోవడానికి తోపుడు బండి కూడా ఇప్పించిన''

❖ ❖ ❖

పది సంవత్సరాలు కాలగర్భములో కలిసిపోయినయి. ప్రకృతిలోనే కాక సమాజంలో కూడా ఎన్నో మార్పులు. రవీందర్ వ్యాపారం మూడు పువ్వులు పదహారు కాయలుగా వర్ధిల్లుతున్నది. బ్యాంకులోను పూర్తిగా చెల్లించడమే కాకుండా నాలుగులక్షలకుపైగా డబ్బుకూడా సంపాదించిండు.

రవీందర్‌కు యుక్తవయస్సు. సూర్యం బాబు హైదరాబాద్‌లో ఏదో కంపెనీలో యాభైవేల జీతంతో ఉద్యోగం చేస్తున్నాడు. సూర్యం పెళ్ళి నిశ్చయం అయింది. శివరాత్రి తర్వాత పెళ్ళి. ఇదే సందర్భములో రవీందర్ పెళ్ళి కూడా చేసేస్తే అతనికి ఖర్చులు కలిసి వస్తాయని దయానిధి భావించిండు. అదే విషయం భార్య శారదకు చెప్పిండు. కొంచెంసేపు మౌనం వహించిన అతడు తిరిగి ఇలా చెప్పిండు. ''రవీందర్ సాధించిన అభివృద్ధి వేలమంది దృష్టికి వచ్చింది. అతనికి భవిష్యత్తులో సమాజంలో మంచి గౌరవ స్థానం లభిస్తుంది''

''పెళ్ళి చేయడం మంచి విషయమే కాని అతనికి అమ్మాయిని ఇవ్వడానికి ముందుకు వచ్చేవాళ్ళు కావాలె కదా!''

''ఎలగందల నర్సవ్వ తన కూతురుకు వివాహం చేస్తానని, అబ్బాయి ఉంటే చూడండని మొన్ననే చెప్పింది. ప్రయత్నిద్దాం రవీందర్‌కు ఆ అమ్మాయి నచ్చితే, ఆ అమ్మాయికి రవీందర్ నచ్చితే నేననుకుంటున్నది సఫలమవుతుంది''

''మంచి ఆలోచన'' అంది శారద.

''సూర్యం మధ్యాహ్నం షాపు మూసేశాక రవీందర్‌ను ఒకసారి వచ్చి నన్ను కలవమని చెప్పు'' అన్నాడు. అప్పుడే అటువైపు వస్తున్న సూర్యంతో.

''అలాగే నాన్నగారు'' అంటూ అతడు బయటకు వెళ్ళిండు. అతడు నిన్ననే హైదరాబాద్ నుండి ఇక్కడకు వచ్చిండు. ప్రతి నెల జీతం రాగానే ఇక్కడకు వచ్చి తల్లికో, తండ్రికో డబ్బు ఇచ్చి వాళ్ళ పాదాలకు నమస్కరించి నన్ను ఆశీర్వదించండి అంటాడు.

దయానిధి మొదటి నెల జీతం డబ్బులు తెచ్చి ఇచ్చినప్పుడే అన్నాడు. ''మాకెందుకురా డబ్బు నువ్వే అక్కడ ఏదైనా బ్యాంకులో వేసుకోకపోయావా?''

''ఇది మీ రుణం తీర్చుకోవడం కాదు నాన్నగారు.ఇది నాకు సంతృప్తి కలిగించే విషయం. దీనిని మీరు కాదనకండి'' అన్నాడు.

దయానిధి చెప్పినటు నర్సవ్వ తన కూతురును తీసుకొని మధ్యాహ్నం వేళకు దయానిధి ఇంటికి వచ్చింది. పెళ్ళి చూపులు జరిగినయి. ఇద్దరికీ ఒకరికొకరు నచ్చిండ్రు. సూర్యం పెళ్ళినాడే రవీందర్ పెళ్ళి నిశ్చయం చేసిండు పురోహితుడు.

❖ ❖ ❖

పదిహేను సంవత్సరాల తర్వాత...

దయానిధి ఆరోగ్యం క్షీణించసాగింది. ఆసుపత్రిలో డ్యాక్టర్ పరీక్షచేసి రెండు కిడ్నీలు చెడిపోయాయని ఎవరైనా కిడ్నీ ఇస్తే తప్ప బ్రతికే అవకాశం లేదని చెప్పిండు.

దయానిధి భార్య, కొడుకు, కోడలు తమ కిడ్నీ ఇవ్వడానికి సిద్ధపడ్డారు. కాని వాళ్ళ కిడ్నీలు మ్యాచ్ కాలేదు. అక్కడే ఉన్న రవీందర్ తనకిడ్నీ సరిపోతే ఇస్తానని ముందుకు వచ్చిండు. రవీందర్ భార్య కళావతి కూడా తన కిడ్నీ ఇవ్వడానికి ముందుకు వచ్చింది. డ్యాక్టర్ టెస్టు చేసి రవీందర్ కిడ్నీ మ్యాచ్ అవుతుందని...రేపే కిడ్నీ తీసి కిడ్నీ అమర్చుతానని చెప్పిండు. ఈలోగా ఈ మందులు వాడండి అని చెప్పి రాసిన ప్రిస్కిప్షన్ సూర్యం చేతికి అందించిండు.

రవీందర్ హాస్పిటల్ హాలులో తిరుగుతుండగా అదే హాలులో అంతకు ముందే కిడ్నీలు చెడిపోయి చికిత్స పొందుతున్న ఇటుకుల తయారీ కాంట్రాక్టర్ కనకరాజు కనిపించిండు. ఒక కిడ్నీకి లక్ష రూపాయలు ఇవ్వడానికి కనకరాజు సిద్ధంగా ఉన్నట్టు అతని బావమరిది అక్కడ కనిపించిన వాళ్ళందరితో చెపుతున్నాడు. ఆ కనకరాజు బావమరిది, రవీందర్ దగ్గరకు వచ్చి అన్నాడు ''నువ్వు కిడ్నీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు ఆసుపత్రి సిబ్బంది ద్వారా తెలుసుకున్నాను. ఒక కిడ్నీ ఇస్తే లక్ష రూపాయలు ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఇస్తావా''

''లక్షకాదు,రెండు లక్షలు ఇచ్చినా నా కిడ్నీని మీ కనకరాజుకు ఇవ్వను. నా కిడ్నీ దయామయుడైన దయానిధి గారికే, అతడు నాకు చేసిన సహాయానికి కృతజ్ఞతగా ఉచితంగా ఇచ్చుకుంటాను'' అన్నాడు. తర్వాత అక్కడ నుండి దూరంగా వెళ్ళిపోయిండు.

❖ ❖ ❖

దయానిధి ఆరోగ్యవంతుడై ఆసుపత్రి నుండి తిరిగి వచ్చిండు. ఇంట్లో ముందు హాలులో బెడ్‌మీద పడుకున్నాడు.

శారద, సూర్యం, అతని భార్య రమాదేవి, కొడుకు కిరణ్ కుర్చీలలో కూర్చున్నారు. రవీందర్, కళావతి వాళ్ళ కూతురు నిక్షిప్త నిలబడివున్నారు. అది గమనించిన శారద అంది.

''అదేమిటి రవీ, నువ్వు నీ భార్య మాకు పరాయి వాళ్ళ లాగ అక్కడే నిలడిపోయారేమిటి ఇలా వచ్చి నా దగ్గర ఉన్న ఈ కుర్చీలలో కూర్చోండి. నువ్వు నాకు మరో కుమారుడివిరా రవీ!'' ఆప్యాయంగా పిలిచింది.

రవీందర్, కళావతి, నిక్షిప్త ముగ్గురు వచ్చి శారదమ్మ చెప్పినట్టు కుర్చీలలో కూర్చున్నారు.

శారద రవీందర్‌వైపు ఆప్యాయంగా చూస్తూ ప్రేమనిండిన కంఠంతో అంది... ''రవీ! నువ్వు నా దేవుడి ప్రాణాలనుకాపాడిన దేవుడివిరా. చిన్నవాడివి కాబట్టి నీకు దండం పెట్టవద్దు. కాని...''

''అమ్మగారూ! మీరు, బాబుగారు,నా జీవితాన్ని తీర్చిదిద్దిన దేవుళ్ళు చిన్ననాడే తల్లిదండ్రులను కోల్పోయిన దురదృష్టవంతుడినే... ఆనాడు బాధపడ్డమాట వాస్తవమే. కాని మీ సహాయ సహకారాలు అందిన పిదప నాకు అన్నీ సమకూరినయి. బాధలన్నీ తొలగిపోయినయి. బాబుగారు ధన సహాయం చేసి సమాజంలో నాకో అంతస్థును కల్పించిన అమృతమూర్తి, ప్రేమానురాగాలు పంచి ఇస్తున్న మాతృమూర్తి మీరు. సూర్యం బాబుగారు నాకు చదువునేర్పిన జ్ఞానదాత. మీరంతా నిండు నూరేళ్ళు బ్రతకాలని ఆ కనిపించని దేవుళ్ణి కోరుకుంటున్నాను''

అందరివైపు ప్రేమగా చూస్తూ, ఇంతమంది తన ఆరోగ్యం గురించి తహ తహపడుతున్నందుకు సంతృప్తి పడుతున్న తరుణంలో దయానిధి ఇంటి ముందుకు ఆడ, మగ పిల్లా పాపలతో పాతికమందికి పైగా అతని శ్రేయోభిలాషులు గుంపులు, గుంపులుగా వచ్చారు.

''సూర్యం!వాళ్ళను లోపలికి రమ్మను, శారదా! వాళ్ళు కూర్చుండడానికి అక్కడ చాపలు పరువు'' అన్నాడు దయానిధి. ■

## సత్యసూర్యోదయం

రాయకు!
నచ్చనిది రాయనే రాయకు!
గీయకు!
మెచ్చనిది గీయనే గీయకు!
ఎవరూమెచ్చకపోయినా ఫరవాలేదు
చివరి వరకూ నిప్పులాగే వర్తించు!
నిజాలు ఏమిటో గుర్తించు!
నిందలు వేసేవారు నిత్యమూ ఉంటారు
అందమైన వాటిని అసహ్యించుకుంటారు
అయినా చెదరనే చెదరకు!
అల్పులకు బెదరనే బెదరకు!
సత్యం ఎప్పుడూ జ్వలిస్తూనే ఉంటుంది!
నిత్యం తనలో నిర్మలత్వాన్నే కంటుంది
ఎప్పుడూ కల్మషాన్ని శుద్ధి చేస్తూనే ఉంటుంది
ఏమాత్రం వెరవకు అబద్ధభూతానికి!
అది నిన్ను చూసి పారిపోవాలి
అపజయం పాలై ఆవిరైపోవాలి!
సత్యసూర్యోదయం కావాలి!
సకల జనాభ్యుదయాన్ని తేవాలి!!

డా।। అయాచితం నటేశ్వరశర్మ